# మా మేనమామ

**మధుమూర్తి**

ఒకసారి మా మామయ్యను చూసినవాళ్ళెవరూ ఆయన్ని మరచిపోలేరు. ఆయనలో అంతటి ప్రత్యేకత ఉంది. మా ఊరు ఆ తాలూకాకు ప్రధాన కార్యాలయం. అంచేత ఆ తాలూకాలో ఉన్న పెద్దమనుషులంతా ఎప్పుడో ఒకప్పుడు మా పురవీధులగుండా విహరించి కోర్టును సందర్శించకుండా ఉండలేరు. కాబట్టి వారందర్నీ చూసిన పిమ్మటనే మా మామయ్యలో విశిష్టత లేకపోలేదనే నిర్ణయానికి వచ్చాను.

మా మామయ్య 19వ శతాబ్దం ఆఖరి పాదంలో పుట్టాడు. ఈ శతాబ్దంలో ఇప్పటికి రెండు పాదాలు దాటించి మూడవ పాదంలోకి అడుగుపెట్టాడు. "ఈ మూడో పాదం ముగిసేవరకూ ఉండకపోనురా అబ్బీ!" అంటూంటాడు మా మామ. "నాలుగు పాదాలూ చూసి మరీ వెళ్ళివచ్చులే మామయ్యా తొందరేముంది?" అని నేను అంటూంటాను. ఆ మాటకి మా మామ ఆనందం ఎంత అని వర్ణించను? మిఠాయి అందుకున్న పిల్లవాడిలా సంబరపడతాడు. ప్రాణం అంటే తీపి అంటారు పెద్దలు. ముసలివాళ్ళకి చిరంజీవిత్వమే చీనామిఠాయి అని మా మామ ఆనందం చూసినప్పుడల్లా అనుకుంటూ ఉంటాను.

మా మామయ్యను చూసిన వాళ్ళెవరూ ఎందుకు మరచిపోలేరంటే ఆయన మిమ్మల్ని 'తొలి చూపు'లోనే వశంచేసుకుంటాడు. మీ కన్ను ఆయన పలుకుతో కాని చెదరదు—లేదా పలువరస ప్రదర్శనతో గాని మరొకచోటికి నడవదు.

దీనికి కారణం ఏమిటంటారా?

ఆయన ఒక యుగం ఆఖరున పుట్టాడు. ఆయనకు ప్రాజ్ఞత వచ్చేసరికి కొత్తయుగం వింత పువ్వులు పూస్తోంది. దాని నాగరికత కొంచెం కొంచెంగా ప్రబలుతూ ఉంది. ఆ నాగరికత స్వల్ప విదేశీస్వభావం కలది కావటంచేత మా మామయ్య దాని ప్రభావానికి లొంగలేదు. పదహారణాల ఆంధ్రుడులాగ, తెలుగుజాతి ఆకారలక్షణాలకు తిలోదకాలిప్పించే నాగరికతకు తల ఒగ్గకుండా, కళింగరాజ్య పూర్వ ఔన్నత్యానికి కళంకం రాకుండా ఉండాలని మా మామ కంకణం కట్టుకున్నాడు. అందుచేత ఆయన తలకి పాగా రాజులా, ధరిస్తాడు. అది ఆయనకు కిరీటంలాగే ఉంటుంది. ఇంక ఆయన మూతిమీదనున్న మీసకేశాలు ఆ ముఖానికి వన్నె తెస్తుంటాయి. అది పౌరుష చిహ్నం. జాతిబిడ్డ లక్షణం—అని ఆయన నమ్మకం.

మామిడంచు పంచకి ఎర్రటి రంగుగల దానినే ఎల్లప్పుడూ బిళ్ళగోచీతో ధరిస్తాడు. ఆయన పంచ మారినా రంగు మారదు. రంగులు మార్చకుండా ఉండడమే జాతి లక్షణం అంటాడాయన.

పందలపాకలో తయారైన ముతక గుడ్డను ఒంటిని కప్పుకునేటట్లుగా కుట్టించిన జుబ్బా ధరిస్తాడాయన. దానికి బొత్తాములుగాని, అవి పెట్టుకోడానికి కావలసిన చిల్లులుగాని ఉండవు. ఎందుకంటే ఆ జుబ్బాతో బాటు, దానిపైన ఆయన ధరించే వల్లెటికోటుకూడా "బొత్తాం వినా" కుట్టించబడడంవల్ల ఆయన ఛాతీ పూర్తిగా వాయుదేవునికి, దినకరునికి అంకితమై ఉంటుంది. అలా ఉండాలని ఆయన ఆశయం.

ఇంక ఆయనధరించే చెప్పులు మాపల్లెలో కొంకడు కుట్టినవే అయిఉండాలి. అవి ఆయనరాకను 'బహుపరాక్' పలుకుతూంటాయి. పాలంగట్లమీద పాముల్ని చెదిరించినట్లు అవి పురవీధుల్లోని పురుషుల్ని చెదిరిస్తూంటాయి.

మా మామయ్యకు నోట్లో చుట్ట ప్రత్యేకాకర్షణ. ఆ చుట్టకి చివర నిప్పంటే లంకపొగాకు ఘుమఘుమలు చుట్టుపక్కలవారికి అందుతాయి. కాని ఆ చుట్టకి చావు ఎక్కువగా నిప్పువల్ల కాదు. నీటివల్లే కలుగుతుంది. అది ఆయననోట్లో నానినాని చస్తుంది.

ఆయన మాట్లాడేది తెలుగుభాష. మరొకలా నాలుక తిరగదు.

ఇటువంటి అక్షణ లక్షణుండైన మా మామయ్య రోజూ తెల్లవారుఝామున నాలుగుంపావుకి లేస్తాడు. ముఖం కడుక్కుంటాడు. పురపాలక సంఘంవారు నాలుగున్నరకి మా ఊరి కుళాయిలకు నీరు పంపుతారు. మా మామయ్య కుళాయిగదిలోనే కూడుని ముఖం కడుక్కొని కుళాయిని తిప్పి దానికిందే కూచుంటాడు.

మాఊరికుళాయిలు నీరు రాబోయేముందు మంత్రాలు చదువుతాయి. ఆరంభంలో చప్పుడుతోగాని చన్నీళ్లురావు. ఆ చప్పుడు వినబడగానే మా మామయ్య "శంభో! శంకరా! మహాదేవ!" అని పంచమస్వరంలో ప్రార్థనశ్లోకాలు ప్రారంభిస్తాడు. మానవరూప శంకరుడికి స్నానమాచరించడం జరుగుతున్నదని మా ఇంట్లోవాళ్లూ, చుట్టుప్రక్కల పదిఇళ్లలో వాళ్ళూ నిద్రలో నే భావించి, కొంచెంగా మేల్కొని, తమ గడియారాలకి టైం దిద్దుకుంటారు.

మా ఊరుసంగతి మీకు తెలియదేమో! ఎండాకాలంలో అతి వేడి, శీతాకాలంలో అతి 'చలి', వర్షాకాలంలో అతివృష్టి: ఈ ఋతులు ఎంత తీవ్రంగా ఉన్నా కాని, శీతోష్ణస్థితిగతులకు లొంగకుండా మా మామయ్య 'నిత్య శీతల జల స్నానాన్ని' కానిస్తాడు. అంచేత ఆ పేటలో తెల్లవారుఝామున ఒళ్లు తెలియని నిద్రలో ఉన్నవారందరికీ మా మామయ్య 'అలారంబెల్'లా ఉపయోగిస్తున్నాడు. అది వారు మా మామకు ఇచ్చిన మర్యాదతో నిండిన అభినందన. కాని నా దృష్టిలో మా మామ ఉచ్చైస్స్వరశక్తి గల 'కోడి'! అది ఆయనఎదుట అనే మాట. మరొకటిఉంది. దానిని మా మామకు వినబడకుండా, అందజేయకుండా ఉండే చోట్ల అటుంటాను: నిశిలో కుక్కుట లక్షణం గల గార్దభం!! నేనీ అభినందన పత్రకాన్ని అందజేస్తే అల్లుడి హాస్యం అని విన్నవాళ్లంతా అంటారు. మీరూ అలాగే అంటారు.

'ఏకపథురయో ద్వంద్వకార్యో' అన్నట్లు మా శంకరం మామ స్నానంచేస్తూనే జపం ముగిస్తాడు. దీనికి ఒక కారణం ఉంది. వారి శ్లోకపఠనం మా బావ చెవిని పడగానే లేచి, తన పిల్లల్ని పడుకున్నట్లే గదిలో ఆవుని తట్టి పాలు పిండాలి. మా అత్త లేచి పొయ్యిలోని పిల్లిని లేపి, చీకట్లో పేళ్లకు తీసి లేలు కడితే చీకట్లో చీమ కుట్టిందనుకుని నిప్పు వెయ్యాలి. మా మామయ్య జపం అయేటప్పటికి మా బావ పాలు పిండడం పూర్తి అయి, దానిని మా అత్తయ్య కాచటంకూడా పూర్తి కావాలి. వీట్లలో అలస్యం అయితే మామయ్య మనసులో తాళలేడు......మనసు మనసులో ఉండక పోవడమే కారణం. ఆయన మనస్సు స్వల్పంగా స్వస్థానంనుంచి ప్రక్కకు తప్పుకో ప్రయత్నించడానికి ఒక మహా కారణం ఉంది. అది కాఫీ అలవాటు!!

నాగరికతయొక్క వైరితలల లక్షణాల్లో ఒకదానిగా కాఫీని చేర్చుడు మా మామయ్య. అది ఔషధప్రాయం అటాడు. ఈ కాఫీ అలవాటుకు ఆయన కొత్తశతాబ్దం

ప్రథమ పాదంలో లొంగిపోక తప్పలేదు. 'టైఫాయిడ్' జ్వరం వచ్చి వెడుతూ వెడుతూ మా మామకు చెంబాతో కాఫీని అందించి "రోజురోజుకూ మోతాదు పెంచు" అని ఆశీర్వదించి వెళ్ళింది. 'శిరసా గృహ్ణామి' అన్నాడు మా శంకరంమామ!

"ఏం మామయ్యా? కాఫీ తెలుగు పానీయం కాదుకదా ఎందుకు సేవిస్తున్నావ్?" అని ఓసారి ప్రశ్నించాను. "నోర్ముయ్‌రా అబ్బీ!" అనకుండా నాకు సమాధానం చెప్పాడు. నేనంటే ఆయనకెంతో అభిమానంకదూ! స్వయానా చెల్లెలి కడుపున పుట్టిన చిన్నవాణ్ణి మరి.

"ఏం చెప్పనురా అల్లుడూ? పాత ఆచారాలు, సంప్రదాయాలూ ఉన్నాయ్ చూడూ, అవి మనసునే లొంగదీస్తాయి; దేహాన్ని పట్టుకోవు... ఈ తెల్లవాడి ఆచార వ్యవహారాదులున్నాయ్ చూడూ; అవి మనసుని ముట్టుకోవు, దేహాన్నే పట్టుకుంటాయ్. కాఫీ అనేది పొట్టలో పడవేసే మందు కనుక ఔషధం జాహ్నవీతోయం అని సేవిస్తున్నాను. అదీగాక నా భావనాపటిమవల్ల చెబుతున్నాను విను అబ్బీ— తెల్లవాడి ఇతర సంప్రదాయాలు ఏవీ మనకు వచ్చేవ్ కాని ఒక్క కాఫీని మాత్రం ఆంధ్రులు దత్తత చేసుకోవచ్చురా. దానికి ఆ అర్హత ఉంది" అంటాడు మామయ్య. నేనింకేం అనను?

"అరవదేశంలో పుట్టి పెరుగుతుంది కాఫీ మామయ్యా" అని అంటే వాళ్ళు మనకు సోదరులౌతారనీ, అన్నదమ్ముల బిడ్డకు పెంచుకునే హక్కు ఉందనీ తెలియదుట్రా అంటాడు. మరి ఏ వాదనకైనా లొంగుతాడు కాని కాఫీ వ్యతిరేకవాదన అంటే మాత్రం మామయ్య లొంగడు. కాఫీ అంటే ఆయనకంత అభిమానం. ఆయన పూజాపునస్కారాలు స్నానంతో ముగించి కాఫీపానం పూర్తిచేసేటప్పటికి ఉషాదేవి ఉదయిస్తుంది.

వెనువెంటనే ఒట్టలు ధరించి, తలపై బుట్టవంటి పాగా పెట్టుకుని మా మామయ్య వీధిలో ఉదయిస్తాడు. అప్పుడే సూర్యుడు మా మామకు గుడ్‌మార్నింగ్ పలుకుతాడు. తొలిసూర్యకిరణాలకాంతిలో మామామయ్య అడుగులు వేస్తూ ఫర్లాంగులు రెండునడిచి, రెండువీధులుమళ్ళి, పెద్దకూతురును పలుకరించడానికి వెళ్తాడు. ఇది ఆయన దినకృత్యాల్లో మొదటిది. అప్పటికి పెద్దకూతురుమాత్రం తండ్రిమీద గల భక్తితో కాఫీని రెడీచేసి ఉంచుతుంది. అల్లుడు మాత్రం ఇంకా పక్కలోంచే దశకు రాడు. పుత్రిక అందిచ్చే కాఫీ పుచ్చుకుని ఆమెను యోగక్షేమాలు అడిగినవెంటనే బయలుదేరి తిన్నగా మాఇంటికి వస్తాడు. అక్కడికి పది బారల్లోనో, మహా ఉంటే మరో ఐదు బారల్లోనో ఉంటుంది మాఇల్లు. ఆయన దైనందిన కార్యక్రమాలలో ద్వితీయస్థానం అందుకున్నది ఈ సందర్శనం. మాఅమ్మ అన్నయ్య వస్తాడనే అభిమానంతో తండ్రి పోయిన తరువాత తండ్రంతటివాడు అన్నయ్య అనే గౌరవభావంతో చక్కని, చిక్కని కాఫీ తయారుచేసి హృదయపూర్వకమైన కానుకగా అందిస్తుంది. అరగంటకాలంలో ముచ్చటగా మూడుసార్లు, మూడురకాల గ్లాసులలో మూడురకాల స్థలాల్లో మా మామయ్య కాఫీ సేవిస్తాడు. కాఫీ అంటే ఆయనకు అంత అభిమానం; వల్లమాలిన అపేక్ష. సూర్యుడు సెలవు పుచ్చుకున్నా, వరుణదేవుడు కరుణజూపినా మా మావయ్య మట్టుకు కూతురింటికి, తోబుట్టువింటికీవచ్చి మూడుసార్లు కాఫీ ముగించుకోకుండా ఉండడు.

ఈసందర్భంలోనే మా అత్తయ్యగురించి చెప్పడం అవసరం. అత్తయ్య కొంచెం వసపోసినపిట్టవంటిది. మాటకారి అంటే మరి బాగుంటుంది. మాయింటికొచ్చి తన భర్త కాఫీ పుచ్చుకోవడం అంటే ఆమెకు సరిపడదు. కాఫీ అంటే మామయ్యకు మొహం వాచిపోతాడనీ, అంతగా మోతాదు సరిపోకపోతే కన్నకూతురింట త్రాగక మరోఇంట్లో తాగటం ఏమిటీ అని ఆమె అంటూంటుంది. తోబుట్టువులకీ ఒదినగార్లకీ మధ్య ఆమాత్రంఅభిప్రాయాలుండకపోవడం ప్రకృతివిరుద్ధం; ఆశ్చర్యంకూడా.

"నాయిల్లే వాడికి పరాయిచోటయితే కూతురిల్లూ పరాయికొంపేను" అని మా అమ్మ ఒదినమీద బాణం విసురుతుంది. ఈ బాణాలు ఆడవాళ్ళమధ్య ఎంత జోరుగా ఇటూ అటూ పొడుచుకుంటూ పరుగెత్తినా కాని మా మావయ్య ఏమాత్రం చలించడు. రైలుబండి పట్టాలు తప్పనట్లుగానే ఆయన రోజూ ఈ రెండుచోట్లా అదనంగా కాఫీ సేవించక మానడు. కూతురుమీదగాని, చెల్లెలిమీదగాని ఏమైనా ఆయన కోరాలు మిరియాలు నూరవలసివస్తే అవన్నీ కాఫీసేవ అయాకగాని ప్రారంభంకావు.

ఆయనకి ఐదారేళ్ళుగా వ్యాపకం ఏమీ లేదు. అంతకుముందు ఆయన చిన్న జమీందారుకి ఛోటా దివాన్‌గా పనిచేశాడు. చిన్నజమీ పరహస్తం కావటంవల్ల మా మామయ్యకి ఆ వ్యాపకం లేదు. మరో ఉద్యోగం చేయడం ఆయనకు అంత అవసరంగా కనుపించలేదు. కొడుకు చేతికి అంది వచ్చాడు. కాస్తోకూస్తో పూర్వులు మిగిల్చి వెళ్ళిన పుణ్యభూములున్నాయి. ఇంకేం లోటు? అంచేత వయస్సు అర్ధశతం కావటంతోనే దివానగిరినుంచి రిటైరయిసాడు. ఐతే అ తీవి మాత్రం పోలేదు. అందుకనే మామయ్య విశిష్టతగల వ్యక్తి అంటాను.

వ్యాపకం ఏదో ఒకటి లేకుండా ఉంటే గాని జీవి గిలగిలా కొట్టుకుంటుంది. అంచేత మామయ్య ఉదయానే ఈ రౌండ్లు ఊరికే కొట్టటం లేదు. ఆయనకు ఎదిగివచ్చిన కూతురుంది. ఆమె పేరు లక్ష్మి. మా ఇంట్లో మా అన్నయ్య ఉన్నాడు. వాడి పేరు కృష్ణమూర్తి. వీళ్ళిద్దరికి శుభముహూర్తాన ముళ్లు పడేయడమే ప్రస్తుతం మా మామయ్య వ్యాపకం. మేనరికం చేసుకునే అవకాశం ఉంటే ఆ అవకాశాన్ని జారవిడుచుకుంటే లోకం తనను తిడుతుందని మామయ్య బెంగ. అన్నదగ్గర పిల్ల లేకపోయినా, చెల్లిదగ్గర పిల్లవాడు లేకపోయినా ఆ బెంగ ఉండదు. ఇద్దరిదగ్గరా ఒకేరకం పిల్లలున్నా ఆ బెంగ ఉండదు. సరియైన పిల్లలున్నా వారి వయసులో వ్యత్యాసం కావలసినంత లేకపోయినా ఈ బెంగ ఉండదు. కాని మా అన్ననీ, మా మావకూతురు లక్ష్మిని చూసిన వాళ్లు దంపతులైతే బాగుండునని అడగకపోయినా ఆశీర్వదిస్తారు.

మా మామయ్యకూ ఈ సంబంధం చేసెయ్యాలనే కోరిక ఉంది. అందుచేత ఆయన మా ఇంటికి వచ్చి కాఫీ సేవించి మా అన్న బాగోగులన్నీ చూసి వెడుతూ వెడుతూ మా అమ్మతోనో, అయ్యతోనో 'వీడికి ఈ పరీక్షలయాక ముడి వేసెయ్యాలి సుమా' అంటాడు. మా అమ్మ ఆనందిస్తుంది. మా నాన్నమాత్రం బావగారు రెండు బారలు వడవగా చూసి "మీ అన్న దంతటి శాక్యం? వాడికి ముడివెయ్యాలనే అంటాడే గాని ఆ పాపిష్టి నోట్లోంచి తన కూతురిని కట్టిపెట్టాలని అనడుకదా!" అంటాడు. ఈ మాటలకి మా అమ్మ మొహం అంతా కోపగిస్తుంది! ఆ రోజుమాత్రం ఇంకా బావాబావమరదుల మధ్య నలుగుతున్న అహంభావా లెంతవరకూ నిజమో కని పెడదామని మా అమ్మ నిర్ణయించుకున్నట్లుంది.

"అటువంటి దుర్బుద్ధి మా అన్నయ్యకు లేదు" అని అమ్మ ఊరుకుంది.

మా నాన్నలో కోపం పడగెత్తింది.

"మీ అన్నకు స్వంతంగా ఒక బుద్ధి ఉంటే ఇక నేం కావాలి?" అన్నాడు.

నేనూ మా అన్నయ్యా గదిలోంచి వచ్చి చూశాం. పాములు పడగలెత్తాయనీ అవి ఒకదాన్నొకటి కరుచుకోకుండా చూడాలంటే నాగస్వరం పాడాలనీ అనుకున్నాం. కాని, ఏ పాముకి ముందు నాగస్వరం ఊదాలీ అని నేను ఆలోచిస్తూండగానే అన్నయ్య చటుక్కున నాన్నపక్షం పలికాడు.

"జానేఅమ్మా – మావయ్యమాట నెగ్గుతుందిలే ... అసలైన అత్తయ్య అంగీక



"చిన్న అడుగు, కన్నె అడుగు
చిట్టి అడుగు, పొట్టి అడుగు...
మెట్లు మెట్లు, రాతిమెట్లు
కొరుసల్ల రాతిమెట్లు" (బాపిరాజు)

ఫోటో: పి. సుకుమార్ — మద్రాసు.

# ★ మా మేనమామ ★

ంచాలికాని!" అన్నాడు మా అన్నయ్య.

"మా ఒదినకీ ఇష్టమే ఈ సంబంధం... మాటలు కట్టిపెట్టు" అంది మా అమ్మ.

"అదేదో ఈవేళే తేల్చెయ్ "శుభస్య శీఘ్రం" అన్నాను నేను.

నా సలహామీద వాదన చాలా పెరిగింది. ఆడపెళ్లివారు మా అమ్మాయిని చేసుకోండని మగపెళ్లివారిని అర్థించడం ఆచారంగాని, తారుమారుగా అర్థించడం అలవాటు కాక పోగా అవమానం అని మా నాన్న పట్టుదల. పరాయి సంబంధం అయితే అలాంటి పట్టింపులుండాలిగాని నాకు స్వయానా అన్నగారిని మీకు స్వయాన పినతండ్రి కూతురైన మా ఒదిననీ అడగటంలో అహంభావం ఎందుకుండాలని మా అమ్మ వాదన.

ఐతే పిల్లికి గంట కట్టేదెవరు? అనే సమస్య తలెత్తినట్లుగానే మా ఇంట్లోవాళ్లకి మా అన్నకు పిల్లనిస్తారా ఇవ్వరా అని మామయ్య ఎదురుగా అత్తయ్యని అడిగేదెవరు అనే చిక్కు ఏర్పడింది.

"నేనున్నాగా!" అని నేననగానే మా నాన్నకి కోపంవచ్చి "పెద్దవాడివైనావా పెళ్లి పెద్ద వవుతావా?" అన్నారు. నిస్సహాయంగా నా నోటికి తాళం బిగించింది. మా అమ్మకి మాత్రం కంగారు పుట్టింది. ఇదిగో విసిగిపోతుంది నేథయంతో "నేనే వెడతాను. మరొకళ్లెవరు ఎందుకు? తిన్నగా ఒదిన నే నిలబెట్టి అడుగుతాను" అని చీరకొంగు నడుంకి బిగించుకుంటూ అన్నది. ఝాన్సీ లక్ష్మి గుర్తుకొచ్చిందన్నాడు మా అన్నయ్య అమ్మ ముఖభంగిమ చూసి.

మా నాన్న ఏమీ అడ్డుపెట్టలేదు. మా

# ద్వితీయము

## కంచి వాసుదేవరావు

### 1

సర్వసామాన్యముగా జరిగే సంగతే అయినా దాని ప్రభావము ఒక్కొక్క మనిషిమీద విశేషముగా వుంటుంది. పెత్తండ్రికొడుకు, శర్మ భార్య పోవటము అసాధారణమయిన విషయము కాదు. అయితేనేం ఆ సంఘటన ప్రభావము శ్రీమన్నారాయణమీద యింతా అంతా కాదు.

శర్మ శ్రీమన్నారాయణకన్న అయిదేళ్లు పెద్ద. తనకి పద్దెనిమిదేళ్లప్పుడు శర్మకి పెళ్ళి అయింది. శర్మభార్య కాపురానికి వచ్చింది. అంతే! అందాకా రాత్రి పదిగంటలుదాకా వూరిమీద షికార్లు కొట్టేశర్మ ఏడు దాటిన తర్వాత యిలు దాటేవాడు కాదు. తన భార్యనుగురించి ఎన్నో విషయాలు చెప్తూ వుండేవాడు. తనూ ఆయింటికి తరచుగా వెళ్తూండేవాడు. ఆ భార్యాభర్తల అన్యోన్యత వారిమధ్య అనురాగాభిమానాలు అతన్ని ఆకర్షించాయి. అప్పుడే రెండో పదిలో అడుగుపెట్టున్న శ్రీమన్నారాయణ తనకి రాబోయే భార్యకూడా తన వదినలాంటి అనుకూలవతే కావాలని కోరుకునేవాడు.

రోజులు గడిచిపోతున్నాయి. శర్మ బిడ్డ తండ్రి అయ్యాడు. అదిగో మూడేళ్ళదయింది. రెండో బిడ్డతండ్రి కాబోతున్నాడు. అతనిజీవితము సుఖముగా గడచిపోతోంది. కాని రెండో కాన్పు కష్టమయి శర్మభార్య సూతికావాతముతో చనిపోయింది. నిజముగా ఎంత హృదయవిదారకమయినదృశ్యమది? శర్మ చంటిపిల్లవాడులా భార్యమీదపడి గుండెలవిసేటు విలపించాడు. అనుకూలవతి అయిన భార్యని పోగొట్టుకోవడముకన్న దురదృష్టమేముంటుంది? శర్మని తనెల్లా వూరడించగలడు? శర్మ మూడేళ్ల కూతురు ఆమెమీద పడి... అమ్మా అమ్మా అని ఏడుస్తూంటే కంట తడి పెట్టనివారు లేరు 'అమ్మని కట్టి ఎక్కడికి తీసుకు వెళ్తున్నారు. అమ్మ యింక రాదా' అని అమాయకముగా ఆ పాప ప్రశ్నిస్తుంటే అందరి హృదయాలు ద్రవించాయి.

శ్రీమన్నారాయణ శర్మని చూసికన్న, ఎక్కువగా ఆ పాపని చూసి జాలిపడ్డాడు. ఏం పాపంచేసిందని పాప కీశిక్ష! నోరారా పిల్చుకు నేంగుకు అమ్మ కరువయిపోయింది! యింత పసితనములోనే నిర్మల మాతృవాత్సల్యానికి దూరమయిపోయింది. తల్లిలేని లోటు తీర్చగలిగినవారెవరు? యీ పిల్ల పెద్దదవుతున్న కొద్దీ ఎంత అసంతృప్తితో పెరుగుతుంది? అదిగాక యీ పిల్లని పెంచడము శర్మకో సమస్య...అసలు యీ పిల్లే లేకపోతే...

ఉన్నట్టుండి తనే శర్మ స్థానములో వుంటే తనస్థితి ఎల్లా వుంటుంది అనుకున్నాడు వద్దు బాబూ యీ దుఃఖము, పగవాడికయినా వద్దు వద్దంటే తప్పుతుందేమిటి? అలా రాసివుంటే!...రాసివుండడము అనగానే మరో విషయము గుర్తుకు వచ్చింది అదేమి చిత్రమో కాని తనచెయ్యి ఏ సాముద్రికుడు చూసినా, ఎవరు తన జాతకచక్రము వేసినా ద్వితీయ ముందనే వారు. ఈనాడు యీ విషయము గుర్తుకు రాగానే అతడు నిలువెల్లా కంపించిపోయాడు. అయితే తనకి భార్యావియోగ ముందా? తన బిడ్డకి యిదేగతి పడ్తుందా?.... ఏమిటి ఆలు లేదు చూలు లేదు...అప్పుడే భార్యావియోగమంటూ బాధపడ్తా నేమిటి అనుకున్నాడు...కాని ఆ భయము వెంటాడుతూనే ఉంది......అనుమానము తీరక యింకా చాలమందికి తన చేతిని, జాతకచక్రాన్ని చూపాడు. అందరూ వకటేమాట కాకపోతే కొందరు కుండ బ్రద్దలు కొట్టినట్టు చెప్పారు. మరికొందరు సూచించారు. జ్యోతిషాలమీద మూఢనమ్మకాలు లేకపోయినా అందరూ ఆ విషయము తప్పక చెప్పేటప్పటికి భార్యావియోగము తనకి రాసివుందన్న దృఢనమ్మకము నాటుకుపోయింది.

భార్యావియోగాన్ని తను భరించలేడు.

---

అమ్మ ఆక్షణంనుంచి పనులు చేసేవేగాన్ని పెంచి నాన్నని ఆఫీసుకీ మమ్మల్ని స్కూలికీ పంపించి అన్నగారింటికి వెళ్లింది. మేం తిరిగి సాయంకాలం గూటికి చేరేటప్పటికి మాఅమ్మ ఇంట్లోనే ఉంది. మా మామయ్య ఇంటికి వియ్యపురాలిలా వెళ్లడం, తిరిగి రావడం అప్పుడే అయిందా అనుకుంటూ నేను వీధి గుమ్మాలు ఎక్కి అమ్మను పిలిచాను. అమ్మ తలుపు తెరిచింది మామయ్యఇంట్లో ఏంజరిగిందో నేను అమ్మను అడగనక్కర్లేక పోయింది.

మా అన్నయ్య ప్రాక్టికల్ క్లాసునుంచి వచ్చేటప్పటికి ఆలస్యం అయింది. నాన్న కూడా తాపీగానే ఇల్లు చేరుకున్నారు. మా అమ్మ జరిపిన పెళ్లి కబుర్ల ఫలితం అంతా మౌనంగా నే గ్రహించాము.

నాన్న కాళ్లు కడుక్కుని తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ వసారాలోకివస్తూ "అన్నమాట నెగ్గిందా?" అన్నారు. నాన్న ప్రశ్నలో రెండర్థాలున్నాయని, తెలివిగా మాట్లాడాడనీ నాకు సంతోషమైంది.

నాన్నకి చెలగాటంగానూ అమ్మకి అవమానంగానూ వాతావరణం ఏర్పడింది. వదినగారి తత్వం, అన్నగారి సత్వం ఎటువంటివో తొలిసారిగా మా అమ్మ కనుక్కోగలిగింది.

"మీ అన్న వీధిలో పెద్దపులి - ఇంట్లో పిల్లికూన అని గ్రహించావా ఇప్పటికైనా" అన్నారు నాన్న.

"మీరు చెల్లెల్నిచ్చి లోకువైపోయారు వాడు-ఇక పిల్లనిచ్చి మరీ లోకువ కానక్కర్లేదు...ఇలా కాలం గడిచే చాలెండి" అంది మా అమ్మ. మా అమ్మ అక్కడ జరిగిన కథా చెప్పలేదు, కనీసం కథాసారమైనా చెప్పలేదు. శ్రవణ ఫలితం విని పర్యవసానం మాత్రం మాకు అందజేయడంలో మా అమ్మ చూపిన తెలివి తేటలకి సంతోషించాం.

"రేపు కాఫీకి వస్తాడా మామయ్య?" అని అడిగాడు మా అన్న.

"రాక ఏం చేస్తాడురా! పొద్దున్నే మూడు మోతాదులు పడితేనే గాని శాంతించడు. పెళ్లాం చివాట్లూ, డబ్బు ఖర్చూ తప్పించుకోవద్దూ?" అన్నాడు నాన్న.

మర్నాడు మా మామయ్య కాఫీకి రాకపోలేదు. వచ్చాడు మా యింటికి. గ్లాసు ఖాళీచేసి మా అన్నకేసి చూసి "బి.ఏ. కి పరీక్షలయాక ముడి వేసెయ్యాలి సుమీ!" అంటూనే వెళ్ళాడు. మా వాడికి ఒళ్ళు మండింది విసురుగా తువాలు భుజాన వేసుకుని చన్నీళ్ళ స్నానాల గదికి వెడుతూ "మీసాలు మాత్రం ఉన్నాయి బారెడు" అని స్వగతం చెప్పుకుంటున్నాడు.

'ఎంత గొప్పవాడు మామయ్య!' అని ఆ క్షణంలోనే నేను నిర్ణయించుకున్నాను.

★